అన్న అని పిలిచిన ఆడపిల్ల మీద హత్యాచారం చేయడానికి అతని మనసెలా ఒప్పింది?

బెహరా ఎర్రమ రాజు కధ

# కడిగిన ముత్యం

"గుడ్ ఈవినింగ్ డాక్టర్..." అంది జ్ఞానప్రసూన లేచి కూర్చుంటూ.

"గుడ్ ఈవినింగ్ హౌడూయూడూ మిస్ ప్రసూనా?" అన్నాడు డాక్టర్ అభిమిత్ర చిన్నగా నవ్వుతూ.


"కాస్త వీక్‌నెస్ తగ్గింది డాక్టర్... అతనికెలా ఉంది డాక్టర్?"

"నథింగ్ టు వర్రి... హి విల్ బి ఆల్‌రైట్. గండం గడిచింది. కానీ, కొద్దిరోజులు ఆస్పత్రిలో రెస్ట్ తీసుకోవాలి!" ప్రక్కనున్న కుర్చీలో కూర్చున్నాడు.

"థాంక్యూ డాక్టర్!... అతని ప్రాణం కాపాడారు. థాంక్యూ వన్స్ ఎగైన్!" డాక్టర్ అభిమిత్ర చిరునవ్వునవ్వాడు.

"చూడండి మిస్ ప్రసూనా! ఇందులో మీరు థాంక్స్ చెప్పాల్సినంత ఘనకార్యం నేనేమీ చేయలేదు. అది మా డ్యూటీ! సాధ్యమైనంత వరకూ ప్రాణాలు కాపాడటానికి ప్రయత్నిస్తాం. ఆపైన దైవం అనుకూలించాలి. అది లేనిదే ఎవరూ ఏమీ చేయలేరు. విషమ పరిస్థితిలో పడి నేను కొట్టుమిట్టాడుతున్న సమయంలో మీరు పరుగు పరుగున వచ్చారు. అంతా సవ్యంగా జరిగింది. శాతవాహన బతికాడు. లేకపోతే నేనెన్ని విధాలుగా ప్రయత్నించినా ఫలితంలేకపోయేది" అన్నాడు అభిమిత్ర.

"అలా ఎన్నటికీ జరగదు డాక్టర్. నేను రాకపోయినా శాతవాహన ఏదోవిధంగా అపాయం నుంచి బయటపడతాడు. శాతవాహన మంచి మనస్సున్న మనిషి! మానవత్వానికి మరో పేరు! అలాంటి సహృదయుణ్ణి భగవంతుడు ఎప్పుడూ ఆదుకుంటాడు..."



జ్ఞానప్రసూనా కళ్ళు తుడుచుకుంది.

డాక్టర్ అభిమిత్ర జాలిగా చూసాడు.

"మీరన్నది నిజం మిస్ ప్రసూనా! శాతవాహన చాలా ఉత్తముడు. అతను నా ఆప్తమిత్రుడు. సృష్టిలో మధురమైనది, అమూల్యమైనది శాతవాహనతో చేసిన స్నేహమే అవుతుంది. శాతవాహనను రక్షించుకోలేనేమో, అలాంటి రత్నాన్ని జారవిడుచుకోవా

లేమోనని మీ రాకకు ముందుకలవరపడ్డాను. కానీ దైవం అనుగ్రహించి మీ రూపంలో వచ్చి అతన్ని రక్షించాడు. ఇంతకీ... శాతవాహన... మీకెలా తెలుసు? అతను మీ దగ్గర బంధువా?.. ప్లీజ్! ఇలా అడుగుతున్నందుకు అన్యదా భావించవద్దు''

జ్ఞానప్రసూన క్షణకాలం అభిమిత్రవేపు చూసింది.

అతని మాటల్లోకాని, చూపుల్లోకాని, వ్యంగ్యధోరణిలేదని నిష్కల్మంగానే అడుగుతున్నాడని నిర్ధారించుకుని. అతను నా దగ్గర బంధువుకాదు. దూరపు చుట్టం అసలేకాదు . ఆత్మీయుడు, అంతకన్నా దగ్గరవాడు. మూడుసంవత్సరాల క్రితం నేనీ ఊరువచ్చాను. అప్పట్నుంచీ ఆరునెలలు క్రితం వరకూ వాళ్ళింట్లోనే ఉండేదాన్ని! ఆదరించాడు... గౌరవించాడు. కాని...'' జ్ఞానప్రసూన ముఖంలో విషాదచ్ఛాయలు అలుముకున్నాయి. పెదవులు వణికిపోతుంటే మాట్లాడలేక తల వంచేసుకుంది!

అభిమిత్ర హృదయం బాధగా మూల్గింది.

అకస్మాత్తుగా జ్ఞానప్రసూనా ఎందుకిలా మారిపోయిందో అంతుబట్టక సతమతమయ్యాడు.

ఆమె మనస్సు నొప్పించే విషయాలడిగి ఆమెను బాధకు గురిచేసినందుకు నొచ్చుకున్నాడు.

''మిస్ ప్రసూనా!... ప్లీజ్ బాధపడకండి. మీ గురించి... తెలుసుకోవాలని కుతూహలపడి ఆ వివరాలడిగాను. మీ మనస్సును గాయపరిచాను. అయాం వెరీ వెరీ సారీ!...' అన్నాడు జీరపోయిన కంఠంతో.

జ్ఞానప్రసూనా చప్పున తలెత్తింది. కళ్ళు తుడుచుకుంది.

''లేదు డాక్టర్... లేదు... మీరలా అడుగుతున్నందుకు బాధపడటంలేదు. ఈ విషయం గురించి ఇంతవరకూ ఇంత ఆదరంగా, మర్యాదపూర్వకంగా ఎవరూ అడగలేదు డాక్టర్... మీరింత ఆప్యాయంగా అడిగేసరికి అకస్మాత్తుగా గతంలో నేను పొందిన ఆప్యాయతలు, ఆదరణలు గుర్తుకొచ్చాయి. గతించిన రోజులు తల్చుకుంటే ఎందుకో అరికట్టుకోలేని దుఃఖం ముంచుకొచ్చేస్తుంది. ఇది నా వీక్‌నెస్ అనండి మరేమైనా అనండి ఫర్వాలేదు. ఆ సమయంలో నన్ను నేను కంట్రోలు చేసుకోవటం కష్టతరంగా ఉంటుంది. ఇప్పుడు కూడా అదే జరిగింది డాక్టర్... అంతే!... ఆ రోజులు మళ్ళీ రావాలి. ఆ ఇల్లు మళ్ళీ మళ్ళీ కళకళలాడాలి. అంతవరకూ ఈ అశాంతి నన్ను విడనాడదు. మనస్సు స్థిమితంగా ఉండదు'' అంది జ్ఞానప్రసూన ఆవేదనగా.

అభిమిత్ర కొన్నిక్షణాలు జ్ఞానప్రసూనకేసి చూసాడు.

అతని హృదయం జాలితో నిండిపోయింది. జ్ఞానప్రసూన మాటల్లోని అంతరార్థం ఏమిటో బోధపడటంలేదు. కానీ గతాన్ని గుర్తుతెచ్చుకుని కుమిలిపోతోందని, ఏ సంఘటనో ఆమె హృదయాన్ని తీవ్రంగా గాయపరిచి ఉంటుందని, అందువల్ల మానసిక క్షోభకు గురియై కలత పడుతోందని, అన్నింటినీ మించి ఆత్మీయుడైన శాతవాహన

కోసం దిగులుపడుతూ ఉండవచ్చని భావిం చాడు.

"మిస్ జ్ఞానప్రసూనా! మీరు అనవసరం గా ఆందోళనపడుతున్నారు. శాతవాహనకు ఏమీ పర్వాలేదని హామీ ఇస్తున్నాను. ఈ విషయంలో మీరు బెంగపడవద్దు. ఇకపోతే గతించిన కాలాన్ని, ఏవేవో సంఘటనలనూ తలచుకుని కృంగిపోతున్నారు. గతాన్ని తల్చుకుని ఎప్పుడూ చింతించకండి. వర్తమానం లో అనుక్షణం ఆనందంగా గడపడం అలవర్చుకోండి. భవిష్యత్తును సుఖప్రదంగా మలచుకోవటం కోసం కృషిచేయండి. కష్టనష్టాలు, చిక్కు సమస్యలు, విషమ పరిస్థితులు జీవన మార్గంలో తారసపడటం సహజం. వాటిని ఖాతరు చేయకుండా ధైర్యంగా ముందుకు సాగిపోవాలి. అనుక్షణం కృంగిపోవటంవలన ప్రయోజనంలేదు. ధైర్యంగా ఉండండి. సమస్యలు వాటంతటవే పరిష్కారమవుతాయి. పరిస్థితులు చక్కబడతాయి" అన్నాడు అభిమిత్ర అనునయంగా.


అభిమిత్ర మాటలు జ్ఞానప్రసూనకు ఊరట కల్గించాయి. ఆ మాటల్లోని చల్లదనం, ఆప్యాయత ఆమె హృదయాన్ని రంజింప జేసాయి.

ఏదో తెలియని ఆనందం, కొండంత ధైర్యం ఆవహించాయి. మనసు చల్లనిదైతే మాటలు చల్లగా ఉంటాయి.

"అందమైన రూపం, అంతకన్నా అందమైన మనస్సున్న అభిమిత్ర లాంటి అమృతమూర్తి తోడుగా వుంటే జీవితంలో సుఖసంతోషాలకు లోటుండదు" అనుకుంటూ అతనికేసి ఆరాధనగా చూసింది.

"నామాటలు మీ మనస్సును మళ్ళీ బాధించాయా?" అడిగాడు అభిమిత్ర అమాయకంగా.

"లేదు డాక్టర్ లేదు... మీ మాటల్లో ఎంతో సత్యముంది. అవి నిజంగా అమృతజల్లులా ఉన్నాయి. ఈ క్షణం నుంచి మీరు చెప్పినవిధంగా ప్రవర్తించటానికి ప్రయత్నం చేస్తాను డాక్టర్..." అంది చిన్నగా నవ్వుతూ



''గుడ్‌గర్ల్... యుఆర్ నైస్ గర్ల్ ఇండీడ్ ... ఆడపిల్లలు ఎప్పుడూ అలా నవ్వుతూ కళకళలాడుతూ ఉండాలి'' అన్నాడు నవ్వుతూ.

జ్ఞానప్రసూన నవ్వేసి ఊరుకుంది.

''ఆల్‌రైట్ మిస్ ప్రసూనా! మీరు రెస్ట్ తీసుకోండి... అనవసరంగా ఏవేవో ఆలోచనలు పెట్టుకుని మనస్సు పాడుచేసుకోకండి... నేను మళ్ళీ రేపు ఉదయం వస్తాను. అప్పుడు కూడా ఇలా డల్‌గా కూర్చుంటే సహించేది లేదు'' అంటూ లేచాడు.

''మరి నేవెళ్ళిరానా?'' అన్నాడు అనురాగపూర్వకంగా చూస్తూ.

''వెళ్ళండి డాక్టర్...'' అంది జ్ఞానప్రసూన అతని చూపులకు తట్టుకోలేక కళ్ళు క్రిందకి వాల్చేస్తూ.

జ్ఞానప్రసూన కేసి మరోసారి తన్మయంగా చూసాడు అభిమిత్ర.

అందంగా, అమాయకంగా కన్పించే జ్ఞానప్రసూనను వదిలి అంత తొందరగా వెళ్ళిపోవటాన్కి మనస్సు ఇచ్ఛగించలేదు. అతి కష్టం మీద నిగ్రహించుకుని భారంగా అక్కడ్నుంచి కదిలి వెళ్ళిపోయాడు.

జ్ఞానప్రసూన గాఢంగా నిట్టూర్చింది. అభిమిత్ర వెళ్ళిపోగానే ఆ గదిలో ఏదోవెలితిగా ఏర్పడినట్టయింది. అతను మరి కాస్సేపు కూర్చుని మాట్లాడితే బావుణ్నునిపించింది.

అమృతపు జల్లులాంటి అతని మాటలు ఇంకా ఇంకా వినాలనిపించింది. అందంగా, హుందాగా వుండే అతని విగ్రహాన్ని మళ్ళీ మళ్ళీ చూడాలనిపించింది. తనకు తెలియకుండానే హృదయం నిండా అభిమిత్ర సుందర రూపాన్ని నింపుకుంది. అంతరంగంలో ఏవేవో ఆశలు చిగురించాయి.

మధురమైన ఊహలు చెలరేగాయి. అంతలోనే విదిలించేసి దీర్ఘంగా నిట్టూర్చింది జ్ఞానప్రసూన.

'పగటికలలు ఫలించవు' అనుకుంటూ కిటికీలోంచి అవతలకు చూసింది. కిటికీకి కాస్తదగ్గరగా అవతల గార్డెన్‌లో ఒక గులాబీ మొక్క. దాని కొమ్మ చివర ఒకే ఒక గులాబీ పువ్వు! అది గాలికి అటూ ఇటూ ఊగుతోంది. అందాలు విరజిమ్ముతోంది.

'నేను ఏకాకిని... ఆ పువ్వులాగే... అది గాలికి అటూ ఇటూ ఊగుతోంది, అల్లల్లాడిపోతోంది... తాజాగా ఉన్న తరుణంలో ముచ్చటపడి దాన్ని ఎవరో కోసేస్తారు. ఆ తర్వాతది వాడిపోతుంది, నలిగిపోతుంది. నేలపాలై ధూళిలో కల్సిపోతుంది... అక్కడితో దాని కథ ముగుస్తుంది. దానికి రక్షణలేదు. అందుబాటులో వుంది కనుక దానిని ఎవరైనా కోసెయ్యవచ్చు. నాకు రక్షణలేదు... ఏ దిక్కూలేదు' అనుకుంది జ్ఞానప్రసూన ఆ పువ్వునే తదేకంగా చూస్తూ.

అలా అనుకుంటుంటే జ్ఞానప్రసూనకు విపరీతమైన భయంవేసింది. ఒక్కసారిగా దుఃఖం ముంచుకువచ్చింది. అనుక్షణం భయంగా, బాధామయంగా గడిచే బ్రతుకుమీద విరక్తి కలిగింది. డాక్టర్ అభిమిత్ర మాటలు చెవిలో మారుమ్రోగుతున్నాయి.

కానీ వాటిని ఆచరణలో పెట్టడం అసాధ్యమనిపించింది. మళ్ళీ యధాప్రకారం నిరాశ, నిస్పృహ జ్ఞానప్రసూనను చుట్టుముట్టేసాయి. 'నా' అనే వారు లేని ఈ

ప్రపంచంలో బ్రతకటం దుర్భరమనిపించింది. గడిచిన కాలమే సుఖప్రదమైనది, ఆనందదాయకమైనదని అనిపించింది.

"ఆరోజుల్లో అమ్మ ఉండేది... అన్న ఉండేవాడు... అందుకే ఆ జీవితం అంత హాయిగా మధురంగా గడిచి మధురస్మృతిగా మిగిలిపోయింది" అనుకుంది.

మనస్సు వికలమైంది. ఏవేవో ఆలోచనలు చుట్టుముట్టాయి. బెడ్ మీదవాలిపోయి అశాంతిగా అటుఇటు దొర్లసాగింది.

జీవితంలో అనాథగా మిగిలిపోయిన రోజున దిక్కుతోచక విలపిస్తున్న సమయంలో ప్రక్కింటి భాగ్యలక్ష్మి దగ్గరగా తీసుకుని ఓదార్చింది.

"చూడు ప్రసూనా! ఇలా ఏడుస్తూ ఈ ఇంట్లో కూర్చుంటే పోయిన మీ అన్న తిరిగిరాడు. నా మాటవిను. నీకేం భయంలేదు. నీకెవరూలేరని దిగులుపడకు... నీకు నేను వదినలాంటిదాన్ని. నా మాట విని మా ఇంటికిరా!" అని బ్రతిమాలి తనింటికి తీసుకెళ్ళింది. దినదినగండంగా గడుస్తోందా ఇంట్లో!

ఓరోజు అర్ధరాత్రి దాటాక జ్ఞానప్రసూన గదిలోంచి వెలువడిన అరుపులు, కేకలువిని భాగ్యలక్ష్మి పరుగుపరుగున రావటంతో ఆమె భర్త హృషీకేశశర్మ ప్రయత్నానికి అంతరాయం కలిగింది. భర్త చర్యను అపరిమితంగా ఏవగించుకుంది భాగ్యలక్ష్మి.

"ఛీ!... వయస్సు పెరుగుతున్నకొద్దీ బుద్ధి తరిగిపోతోంది... సిగ్గులేకపోతే సరి. నోరారా 'అన్న' అని పిలిచే ఆ పిల్లమీద అత్యాచారం చెయ్యటానికి మీ మనస్సెలా ఒప్పింది? ఆ పిల్ల ఒంటరిది, వంటింటి కుందేలులా పడివుంది. ఏం చేసినా చెల్లుతుంది అనేగా మీ ధీమా?... ఏదో నాలుగురోజులు మనింట్లో ఉండి దుఃఖాన్ని మరిచిపోతుందని చేరదీసాను. ఆనాడు మీరు సంతోషంగా అంగీకరిస్తే పొంగిపోయాను. కానీ మీ ఔదార్యానికి వెనుక ఇంత కుత్సితం ఉందని గ్రహించలేకపోయాను. మీరు ఉత్తమ వ్యక్తి



# అందుకు

నిస్సంతురావ్‌ని అడిగాడు శంకరం—

"నీ పెళ్ళై నాలుగేళ్ళయ్యిందనుకుంటాగా? ఇంకా సంతానం కలక్కపోవడమేంటి? ఎవరైనా డాక్టర్ని సంప్రదించలేకపోయావా?"

"డాక్టర్‌తో పనిలేదు!"

"అదేం?"

"మా శోభనంనాటి రాత్రే మావిడ వన్ను రవ్వల నెక్లెస్ చేయించమని అడిగింది. ఇప్పటిదాకా చేయించలేకపోయాను. అది చేయిస్తే తప్ప నాకు సంతానం కలిగే అవకాశం లేదు" తలబాదుకుంటూ అసలు విషయం చెప్పేశాడు నిస్సంతురావ్.

—మోటూరి రాధ (సికిందరాబాద్)

త్వం కలవారని గొప్ప సంస్కారవంతులని భావించాను. కానీ ఇంతటి కుసంస్కారులని కలలో కూడా అనుకోలేదు. ఆడది ఒంటరిగా చిక్కినప్పుడు బయటపడుతుందన్నమాట అసలైన సంస్కారం... ఇదే మీరు చేసారు కాబట్టి పర్వాలేదు. పరువు ప్రతిష్ఠలకు భంగం రాదు. యధాప్రకారం సంఘంలో పెద్దమనిషిగా చెలామణి అయిపోవచ్చు. అదే నేను చేస్తే?... ఏ మగాడ్నో బలవంతం పెడితే కథ రచ్చకెక్కిపోతుంది. పరువు ప్రతిష్ఠలు మంట కలిసిపోతాయి. సమాజం నన్ను కుక్కను కొట్టినట్టు కొట్టి తరిమేస్తుంది. మీకో న్యాయం.. మాకో న్యాయం... ఛీఛీ...

హృషీకేశశర్మ ముఖం జేవురించింది. తీక్షణంగా ఓసారి భాగ్యలక్ష్మికేసి చూసి బయటకు నడిచాడు. ఒకప్పుడు తన అపూర్వమైన అందాన్ని, ఆకర్షణీయమైన అంగసౌష్టవాన్ని చూసుకుని మురిసిపోయిన జ్ఞానప్రసూన, ఆ దుర్ఘటన జరిగిన తర్వాత ఈ అందం ఆకర్షణ పోయి అనాకారిగా మారిపోతే బాగుణ్ను. అప్పుడు నిశ్చింతగా బ్రతకొచ్చు!'' అనుకుంది ఏడుస్తూ.

తన అన్నని, హృషీకేశశర్మను సరిపోల్చి చూసుకుంది. మానవుడికి దానవుడికి ఉన్నంత వ్యత్యాసం కనిపిస్తుంటే 'అన్నా!' అని పిలుపించుకున్న వాళ్ళందరూ 'అన్నలు కారు కాలేరేమో!' అనుకుంది. అలా అనుకుంటుంటే తన అన్న సాయి రోహిణీకుమార్ గుర్తుకొచ్చాడు. తల్లి ఉన్నప్పుడు, ఆమెపోయాక అన్న తనపట్ల చూపిన ఆప్యాయత, ఆదరణ, అన్నతో కలిసి ఆడుకోవటం, బడికెళ్ళటంలాంటి దృశ్యాలు మనస్సులో కదలాడాయి. చెల్లెలి సుఖం కోసం విధీవిరామం లేకుండా కష్టపడేవాడు సాయిరోహిణీకుమార్. వేళకు తగిన నిద్రాహారాలు లేకపోవడంవల్ల ఆరోగ్యం పాడైంది. అశ్రద్ధచేసాడు!

సాధ్యమైనంత డబ్బు పోగుచేసి, పెద్దమొత్తం కట్నంగా ఇచ్చి గొప్పింటి సంబంధం తెచ్చి చెల్లెలి పెళ్ళి ఘనంగా జరిపించాలనే ఆకాంక్ష అతని ఆరోగ్యం కోసం, సుఖం కోసం డబ్బు ఖర్చుచెయ్యనివ్వలేదు.

తాత్కాలికంగా గుణమిచ్చే మందులు వాడుతూ కాలం గడిపాడు. రోగం ముదిరింది. కూడబెట్టినదంతా హరించిపోయింది. చివరకు శూన్యఫలితమే దక్కింది.

డాక్టర్లు పెదవి విరిచేసారని తెల్సి సాయి రోహిణీకుమార్ కృంగిపోయాడు.

''అమ్మా ప్రసూనా!... అంతా సర్వనాశనమైంది. మానవుడు తలచింది జరగటం అసంభవమేమో!... ఇంక నీకు మిగిలిన నీడ ఒక్కటే... అక్కడికి వెళ్ళిపో! ఈ నా ఉత్తరం వాడికి చూపించు. వాడు నిన్ను ఆదుకుంటాడని ఆశపడుతున్నాను. దానికై నా దైవం అనుకూలిస్తాడో లేదో...''ఆయాసపడుతూ ఉత్తరం అందించి, చెల్లెలి కోసం దీనంగా చూస్తుండిపోయాడు. ఆ చూపు అలాగే నిలిచిపోయింది. అనాధగా మిగిలిపోయిన జ్ఞానప్రసూన ఘొల్లుమంది. గుండెలు అవిసెలా రోదించింది.

భాగ్యలక్ష్మి ఇంట్లో తనకు దొరికిన నీడ 'పడగనీడ' అని నిర్ధారణ అయిపోయాక భాగ్యలక్ష్మిని ఒప్పించి బయటపడింది జ్ఞానప్రసూన.

సాయిరోహిణీకుమార్ వ్రాసిన ఉత్తరం చదివి శాతవాహన అమితంగా విచారించాడు. చిన్నతనంలో తను పోగొట్టుకున్న చెల్లెల్ని తలుచుకుంటూ ఆమెకేసి జాలిగా చూసాడు. అతని హృదయం ద్రవించింది.

"బాధపడకు జ్ఞానప్రసూనా!... ఇకనుంచి ఇది నీ ఇల్లే అనుకో! సాధ్యమైనంతవరకూ నీకేలోటు రాకుండా చూసుకుంటాను. నువ్వింక విశ్రాంతిగా ఉండు" అంటూ ఆమెను లోపలకు తీసుకొచ్చి కూర్చోపెట్టి "ప్రియాంకా!" భార్యను పిలిచాడు. ఆమె వంటింట్లోనుండి బయటకు వచ్చింది.


"చూడు ప్రియా! ఈమె జ్ఞానప్రసూన! నా ఫ్రెండ్ సాయిరోహిణీకుమార్ చెల్లెలు. ఆనాడు తన ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా సముద్రంలో దూకి కొట్టుకుపోతున్న నన్ను రక్షించిన సాయిరోహిణీ కుమార్ ఈనాడు లేడు. ఎన్ని జన్మలెత్తినా అతని ఋణం మనం తీర్చుకోలేం! తన చెల్లెలు దిక్కులేనిదైపోతుందని ఈమెకు కాస్త నీడివ్వమని అంతిమ సమయంలో నాకీ లెటర్ వ్రాసాడు. అతని కోరిక మనం నెరవేర్చాలి. జ్ఞానప్రసూన ఇకనుంచి మన దగ్గరే ఉంటుంది. ఆమె ఏ విషయంలోనూ కష్టపడకుండా చూడు"

'అలాగే' అన్నట్టు తలూపి చిన్నగా నవ్వుతూ జ్ఞానప్రసూనను దగ్గరకు తీసుకుంది ప్రియాంక.

ఆనాటినుంచి ఇంట్లో ఒకరుగా కలసిపోయింది జ్ఞానప్రసూన.

అనుక్షణం ఆ ఇంట్లో తను పొందుతున్న ఆదరాభిమానాలకు ఉక్కిరిబిక్కిరి అవుతోంది.

శాతవాహన– ప్రియాంక మనస్సుల్లోకాని, ప్రవర్తనలోకానీ అణుమాత్రమైనా కల్మషం కనిపించకపోవటంతో 'వాళ్ళు నిజంగా దేవతలు' అని ఎన్నోసార్లు అనుకుంది. ఇదివరకులా దిగులుపడటంలేదు. భయం, బెరుకు అసలే లేవు. ప్రతీ క్షణం ఆనందంగానే గడిచిపోతోంది. రోజులు నిశ్చింతగా,




## కోతులకో పార్టీ

బ్యాంకాక్‌కు 110 కిలోమీటర్ల దూరంలో 'లోప్‌బూరీ' అనే ఓ చిన్న పట్టణం ఉంది! అక్కడ ఉన్న అతిప్రాచీనమైన ఓ బుద్ధుడి విగ్రహాన్ని చూడటానికి అనునిత్యం ఎందరో టూరిస్టులు వస్తూ వుంటారు! 'కిట్ వాటనేసోవ్' అనే వ్యక్తి అక్కడ ఓ హోటల్ తెరిచి రెండు సంవత్సరాలలో బాగా సెటిలయ్యాడు! ఆయన చెప్తున్నదాన్నిబట్టి అతడి అదృష్టానికి కారణం అక్కడ సంచరించే కోతులే! అందుకే మొన్నీమధ్యన అక్కడ తిరిగే 600 కోతుల్ని ఆహ్వానించి 52 వేల డాలర్లతో ఓ పెద్ద పార్టీ ఇచ్చాడట! ఈ కోతుల కోతిచేష్టలు టూరిస్టులకు కనువిందు చేయటంతో చాలామంది కోతుల్ని చూడటానికే రావటంతోనే తన బిజినెస్ పెరిగిందంటాడా వ్యక్తి! ఏమయినా సంవత్సరానికోసారి కోతులకు పండుగే!

—జూపిటర్

హాయిగా గడిచిపోతున్నా తనవల్ల శాతవాహనకి ఆర్థికంగా ఇబ్బంది కల్గుతుందేమోనని చాలారోజులు మధనపడింది. రానురానూ ఆ చింత హెచ్చు మీరడంతో శాతవాహనను బలవంతంపెట్టి అతని పలుకుబడి మీద ఓ పెద్ద కంపెనీలో టైపిస్టుగా ఉద్యోగం సంపాదించింది. మనస్సు కుదుటపడింది.

జీవించటానికో దారి దొరికిందనే ధైర్యం ఏర్పడింది. ఉల్లాసంగా కాలం గడుపుతోంది. ఎప్పుడో కాని గతం గుర్తురావడంలేదు జ్ఞానప్రసూనకి.

భాగ్యలక్ష్మి ఇంటిలో అనుక్షణం భయంగా, బెరుగ్గా గడిచిన జీవితం, ఆ ఇంట్లో తను ఎదుర్కొనిన విషమ పరిస్థితులు అప్పుడప్పుడు మదిలో మెదిలేవి.

కాస్సేపు మనస్సు చిందరవందరైనా, ఈ జీవితం ఆనందంగా గడుస్తుండడంవల్ల ఈ చింత ఎక్కువసేపు నిలవటంలేదు.

ఈ జీవితాన్ని ఇప్పటి బ్రతుకును పోల్చిచూసుకుంటే నరకంలోంచి స్వర్గంలోకి వచ్చినట్లు ఉండటమే కాకుండా ఏవిధమైన లోటూ రాకుండా, ఏ విషయంలోనూ మనస్సు కష్టపడకుండా ఆదరంగా చూసుకుంటున్న శాతవాహన అన్నని మరిపించాడు.

అతని పట్ల గల ఆత్మీయతను మరింత పెంచుకుంది. పవిత్రమైన అనుబంధాన్ని పెంచుకుంది. ఏ విధమైన బంధుత్వం, రక్తసంబంధంలేని ఆ అనుబంధం లోకానికి విడ్డూరంగా కన్పించింది. రకరకాల కట్టుకథలు, దవడలు నొక్కుకోవడాలు, ఛీత్కారాలు, అవహేళనలు ప్రారంభమయ్యాయి. ప్రియాంక బ్రతుకు నాశనమైపోతోందని వాపోయారు.

ఆమెపట్ల తమ ప్రగాఢ సానుభూతిని కనబరుస్తూ రకరకాలుగా కబుర్లు చెప్పి అవమాన బీజాలు నాటి ఆమె మనస్సు విరిచేసారు.

ప్రియాంక లోకుల మాటలను అంతగా పట్టించుకోలేకపోయినా రానురాను ఆమెకి కూడా శాతవాహన... జ్ఞానప్రసూనల ప్రవర్తన విచిత్రంగాను, ఎబ్బెట్టుగానూ కన్పించింది.

మునుపటికన్నా జ్ఞానప్రసూన ఉత్సాహంగా ఉండడం, ప్రత్యేకంగా అలంకరించుకోవటం, శాతవాహనతో కలిసి కేరవ్స్, చదరంగంలాంటి ఆటలు ఆడటం, ఇద్దరూ కూర్చుని కబుర్లు చెప్పుకోవడం, నవ్వుకుంటూ ఉండడం... ఇలాంటివన్నీ లోకులు తన కళ్ళకి తగిలించిన రంగుటద్దాల్లోంచి గమనిస్తున్న ప్రియాంక మనస్సులో తీవ్రమైన సంఘర్షణ మొదలైంది.

క్రమక్రమంగా ఆమెలో అనుమానం ఇనుమడించింది. శాతవాహన కోపం పట్టలేకపోయాడు. ప్రియాంక చెంప చెళ్ళుమనిపించాడు.

"ప్రసూనకు నాకూ అక్రమ సంబంధాలేం లేవు. హద్దులుమీరి అసహ్యంగా మాట్లాడకు. మనస్సు కష్టపడే మాటలంటే మర్యాదదక్కదు" అరిచాడు.

"ఇంతవరకూ వచ్చిందన్నమాట వ్యవహారం?" ఆగ్రహావేశాలతో ఊగిపోతూ తన గదిలోకి వెళ్ళి అయిదారునిమిషాలలో తిరిగివచ్చింది. ఆమె ముఖం ఎర్రగా కందగడ్డలా వుంది. తన కోపానికి తెరవేయలేని మనస్తత్వం

ఆమెది.

"దీనికి మీకు ఎటువంటి సంబంధం వుందో మీకు తెలుసు. ఇటుపైన మీకూ, నాకూ ఎటువంటి సంబంధంలేదని తెలుసుకోండి" చేతిలోని సూట్‌కేసుతో చరచర బయటకు నడిచివెళ్ళిపోయింది ప్రియాంక.

శాతవాహన నిశ్చేష్టుడయ్యాడు. ఆ మరుక్షణంలో జ్ఞానప్రసూన కూడా ఇంట్లోంచి వెళ్ళిపోవటం అతడు గమనించలేదు. పిచ్చివాడిలా చూస్తూ శిలావిగ్రహంలా నిలబడిపోయాడు.

* * *

జ్ఞానప్రసూన కళ్ళు తెరిచింది. తన ముఖంలోకి ఆదుర్దాగా చూస్తూ కనిపించాడు డాక్టర్ అభిమిత్ర.

"డాక్టర్..." అంది నీరసంగా.

"యస్ మిస్ ప్రసూనా!... హౌడూ యూ ఫీల్ నౌ..." ఆప్యాయంగా అడిగాడు డాక్టర్ అభిమిత్ర.

జ్ఞానప్రసూన సమాధానం చెప్పలేదు. నెమ్మదిగాలేచి కూర్చుని అయోమయంగా ఆ రంగురంగుల అందమైన గదిగోడల కేసి చూడసాగింది.

"ఇది మా ఇంట్లో ఓ గది! హాస్పిటల్‌లో ఇంకా ఉంచితే మళ్ళీ స్లీపింగ్ టేబ్‌లేట్స్ దొంగిలించి మింగేస్తారని భయపడి మిమ్మల్ని క్కడికి తీసుకొచ్చాను..." అన్నాడు డాక్టర్ అభిమిత్ర నవ్వుతూ.


జ్ఞానప్రసూన తలవంచేసుకుంది. ఆమె కళ్ళు వర్షించటాన్కి సిద్ధంగా వున్నాయి.

"నన్ను బ్రతికించి శిక్ష పొడిగించారు డాక్టర్..." అంది గద్గదికంగా.

"వాట్?... శిక్ష పొడిగించానా?"

"యస్ డాక్టర్... బ్రతికుండి ఈ శిక్ష అనుభవించేకంటే చావటమే నయం"

"మీ మాటలు నాకర్థం కావటంలేదు... ప్లీజ్... కాస్త క్లియర్‌గా చెప్పండి... మీరనుభవిస్తున్న శిక్షేమిటి? అసలు మీరెందుకు చనిపోవాలనుకుంటున్నారు?" జ్ఞానప్రసూ



న నిర్జీవంగా నవ్వింది.

"నా జీవితమే ఒక శిక్ష డాక్టర్... ఏ జన్మలోనో చేసుకున్న పాపానికి ఈ ఒంటరి బ్రతుకు శిక్షగా విధించబడిందనిపిస్తోంది... చూడండి డాక్టర్!... మీవంటి విజ్ఞాన సంపన్నులకు లోకంలో ఒంటరి ఆడదాని బ్రతుకు దుర్భరమని చెప్పనవసరంలేదు. నేను ఒంటరిదాన్ని!... ఏ దిక్కూ లేని దాన్ని! నా బ్రతుకెంత భయంకరంగా నడుస్తున్నదో, అడుగడుగునా నేనెన్ని విషమ పరిస్థితులను, క్లిష్ట సమస్యలను ఎదుర్కొం టున్నానో, నాకెంత రక్షణ ఉందో, ఎంత గౌరవం వుంటదో విశదీకరించి చెప్పనవసరం లేదు... ఎన్ని కష్టనిష్ఠూరాలెదురవుతున్నా గౌరవంగా బ్రతకాలని, ధైర్యంగా పరిస్థితుల తో పోరాడాను. కానీ ఫలితం శూన్యం. నాలో ఓరిమి నశించింది. బ్రతుకుమీద ఆసక్తి ఏనాడో అంతరించింది... ఐతే నిన్న సాయంకాలం మీమాటలు విన్నాక నాలో ఏదో నూతన శక్తి ప్రవేశించినట్టయింది. బ్రతకాలనే ఆశ చిగురించింది. కానీ మీరు వెళ్ళిపోయాక యధాప్రకారం నిరాశ, నిస్పృహలు ఆవహించాయి. ఏవేవో ఆలోచనలతో రాత్రి రెండుగంటలవరకు అశాంతితో గడిపాను. మనస్సు చిందరవందరైపోయింది. చావాలో, బ్రతకాలో తెల్సుకోలేక చాలాసేపు మదనపడ్డాను. చివరకి దినదినగండంగా గడిచే జీవితాన్ని అంతం చేసుకోవడం మేలనిపించింది..." జ్ఞానప్రసూన గొంతు దుఃఖంతో పూడుకుపోయింది. మాట్లాడలేక తలదించేసుకుంది.

"మిస్ ప్రసూనా! ఇంతకాలం మీరుపడిన బాధవలన మీకలా అనిపించింది. బాధామయమైన జీవితంమీద విరక్తి కల్గటం సహజం. అంతమాత్రంచేత అమూల్యమైన జీవితాన్ని అంతం చేసుకోవడానికి ప్రయత్నించటం వివేకవంతుల లక్షణం కాదు... మానవత్వం లేని వారెవరో మిమ్మల్ని అవమానించారు. క్రూరమృగాల్లా వెంబడి మిమ్మల్ని భయపెట్టారు. వాళ్ళు అసలైన రాక్షసులు. వాళ్ళబారినుంచి తప్పించుకుంటూ బ్రతకటం కష్టమే కానీ వారితోపాటు మంచి మనస్సున్న మనుష్యులెందరో ఈ లోకంలో ఉన్నారు. వారి సహాయ సహకారాలందుకుంటూ నిశ్చింతగా వుండటం అలవర్చుకోండి... మీకెవరూ లేరన్న దిగులు మానేసి మీచుట్టూ ఉండే మనుషుల్ని జాగ్రత్తగా గమనించండి. ఎంతోమంది ఆత్మీయులు, ఆప్తమిత్రులు కనిపిస్తారు. మీమేలు కోరేవాళ్ళు, మీ అభివృద్ధిని కాంక్షించేవాళ్ళు మీ ఔన్నత్యాన్ని చూసి ఆనందించే వాళ్ళు ఎంతోమంది కనిపిస్తారు. .."

మాట్లాడటం ఆపి దీర్ఘశ్వాస తీసుకున్నాడు అభిమిత్ర.

"మానవులందరూ దానవులని, నేను కేవలం క్రూరమృగాల మధ్య బ్రతుకుతున్నానని అనటంలేదు డాక్టర్!... ఇంతవరకూ నేనెరిగిన వాళ్ళలో ఎంతోమంది సత్ప్రవర్తులు వున్నారు. మహానుభావులున్నారు. మహాత్ములున్నారు. వారిలో ఒకడైన శాతవాహన సహృదయుడు, సంస్కారవంతుడు. నన్నెంతో గౌరవించాడు. అది లోకానికి విడ్డూరంగా అన్పించింది. మా ఇద్దరి మధ్య ఏర్పడిన 'అన్న—చెల్లి' అనే పవిత్రమైన

అనుబంధాన్ని శంకించారు. అక్రమ సంబంధాలంటగట్టి అడవిగాచిన వెన్నెలవలె చూసారు. చివరకు ప్రియాంక మనస్సు విరిచేసారు. పచ్చని సంసారాన్ని విచ్ఛిన్నం చేసేసి ఆనందించారు. శాతవాహన ఇంట్లోంచి వచ్చాక నన్ను అందరూ గౌరవించారు. ఎన్నోవిధాల సహాయం చేసారు. ఆ మహానుభావుణ్ణి రకరకాలుగా అవమానించి, అవహేళనలను చేసి వాళ్ళ మనస్సులు కష్టపెట్టి తాము సంతోషించారు. దానిబట్టి చూస్తే డాక్టర్... ఈ రాక్షసులు ఇతరులకు మేలుచేయరు. చేసేవాళ్ళని చేయనివ్వరని తేలిపోయింది. లోకంలో గాను రాను మానవత్వం అడుగంటుపోతోందంటే అది కల్లకాదు. మంచిని చెడు మింగేస్తున్న రోజులివి. మానవుల్ని దానవులు అణగద్రొక్కేస్తున్న కాలమిది. మానవత్వాన్ని పెంపొందించుకుని దైవత్వాన్ని పొందవలసిన మానవుడు రాక్షసత్వాన్ని అలవర్చుకుంటూన్న యుగమిది. ఇక ఇది ఇంతే! దీనికి పరిష్కారంకానీ, అంతంకాని లేదు" ఆవేశంగా అంది. డాక్టర్ అభిమిత్ర చిరునవ్వు నవ్వాడు.

"ఆల్‌రైట్ మిస్ ప్రసూనా!... ఆవేశపడకండి.. ఇంతవరకూ మీరెన్నో బాధలనుభవించారు. కనుక ఈ లోకంమీద ఏవగింపు కల్గింది, బ్రతుకుమీద విరక్తి కల్గింది. ఆత్మహత్యకు పూనుకున్నారు. అదంతా గతం.. ప్లీజ్... లీవిట్.,.. ప్రస్తుతం మీకు రక్షణకావాలి. ఒంటరిగా ఉన్న మీకు జంటకావాలి. ఇవన్నీ కావాలంటే మీరు వెంటనే పెళ్ళి చేసుకోవాలి. అప్పుడు మీకు సుఖంగా, సంతోషంగా గడిచిపోతుంది. అందుచేత మీకునచ్చిన వ్యక్తిని పెళ్ళి చేసుకోవటం ఉత్తమం" అన్నాడు ఆమె ముఖంవైపు సూటిగా చూస్తూ.

"నన్నెవరు చేసుకుంటారు డాక్టర్? కోరినంత కట్నం, అడిగినన్ని కానుకలు ఇచ్చి పెళ్ళిచేసే దిక్కూ మొక్కూ లేని అనాథను... 'నిన్ను ప్రేమిస్తున్నాను. నిన్ను చూడకపోతే బ్రతకలేను' ఇలాంటివెన్నో అంటూ వెంబడి కాటువేయబోయారు. కాలసర్పాల్లాంటి మహనీయులు నా అందాన్ని అనుభవించి అదఃపాతాళలోకానికి నెట్టేయబోయారు



## గ్రౌండ్

"పదిహేనేళ్ళ క్రితం ఈ ఇంట్లో రాబర్ట్ అనే వ్యక్తుండాలి! ఆయనుంటే కాస్త పిలుస్తారా?"

"ఆయన గ్రౌండ్‌లో వున్నారు సార్!"

"ఏ గ్రౌండు? ప్లే గ్రౌండా?"

"కాదు! బరియల్ గ్రౌండ్!"

—మోటూరి రాధ (సికిందరాబాద్)

మరికొందరు మహానుభావులు పైసాకట్నం లేకుండా పెళ్ళి చేసుకోవటాన్కి సాహసించ లేకపోయారు'' అంది గాఢంగా నిట్టూరు స్తూ.

అభిమిత్ర కొన్నిక్షణాల జ్ఞానప్రసూన కేసి చూసి తటపటాయించి ''మీకు అభ్యం తరం లేకపోతే నేను సాహసిస్తాను'' అన్నాడు.

''మీరా?...'' చప్పున తలెత్తింది జ్ఞానప్రసూన .

ఆమె హృదయంలో ఒక్కసారిగా కోటి వీణలు మ్రోగాయి. కళ్ళల్లో నీటిపొరలు క్రమ్ముకున్నాయి.

వణుకుతున్న పెదవులతో ''మీరు... మీరు నన్ను... పెళ్ళి... చేసుకుంటారా డాక్టర్?...'' అంది ఆనందాశ్చర్యాలతో ఉక్కిరిబిక్కిరవుతూ.

''అవును నేనే ప్రసూనా!... మీకు అంగీకారమైతే నేను మిమ్మల్ని చేసుకుంటా ను. మీ పరిస్థితి చూసి జాలిపడికాని, మిమ్మల్ని చేసుకుంటాననటంలేదు. మొద ట మిమ్మల్ని చూసిన క్షణంలో మీ రూపాన్ని నా హృదయంలో ప్రతిష్ఠించుకున్నాను. ఆ క్షణం నుంచి ఆరాధిస్తున్నాను. మీరు కాదం టే జీవితాంతం ఆ ఆరాధన అలాగే ఉండిపోతుందికానీ మీ బొమ్మని చెరిపేసి నా హృదయంలో మరొకరి బొమ్మని చిత్రించు కోలేను'' అన్నాడు జ్ఞానప్రసూన ముఖంలో కి ప్రేమగా చూస్తూ. జ్ఞానప్రసూన ముఖం సిగ్గుతో ఎర్రబడింది. కళ్ళు క్రిందకి వాల్చేసింది.

''మీ ఉద్దేశ్యం ఏమిటో చెప్పండి ప్లీజ్?.. మీకు అంగీకారమేనా? లేక అభ్యంతరాలే మైనా ఉన్నాయా?'' మళ్ళీ అడిగాడు మృదువుగా. జ్ఞానప్రసూన తలూపింది అంగీకారసూచకంగా.

''నాకేం అభ్యంతరం లేదు డాక్టర్! మీవంటి మహాత్ములు లభించడం నా అదృష్టం. నేనేజన్మలోనూ పాపం చేయలేద ని, ఇది ఎన్నో జన్మల పుణ్య ఫలమని భావిస్తున్నాను డాక్టర్'' సన్నగా గొణుకుతూ కళ్ళు తుడుచుకుంది జ్ఞానప్రసూన .

''థాంక్యూ మిస్ ప్రసూనా!... థాం క్యూ మిస్ ప్రసూనా!... అయాం వెరీవెరీ హేపీ నౌ... ఈ రోజే మా సిస్టర్‌కు లెటర్ వ్రాస్తాను. ఆమె రాగానే అన్ని ఏర్పాట్లు చేస్తాను'' అన్నాడు అభిమిత్ర ఆనందంగా.

* * *

పోస్టుమెన్ అందించిన కవరు చించి అందులోని ఉత్తరాన్ని బయటకు తీసింది ప్రియాంక.

''మైడియర్ ప్రియాంకకు,

జ్ఞానప్రసూన వ్రాయునది. మనమిద్దరం విడిపోయి ఆరునెలలు దాటింది. ఈ ఆరునెలల్లోనూ అనేకసార్లు నీకు ఉత్తరం వ్రాద్దామని ప్రయత్నించాను. కానీ సాహసిం చలేకపోయాను. ఈనాడు నీకే ఉత్తరం వ్రాసే అదృష్టం నాకు కలిగినందుకు ఎంతో ఆనందంగావుంది. ఇప్పటికీ నీకు నా మీద కోపం కానీ, ద్వేషం కానీ వుంటే కాస్సేపు వాటిని మరిచిపోయి ఈ ఉత్తరాన్ని చివరి అక్షరంవరకూ చదవమని కోరుతున్నాను. ఆనాడు నా మూలంగా శాతవాహన, నువ్వు

ఘర్షణపడి విడిపోయారు. నువ్వు వెళ్ళిన మరుక్షణంలోనే నేనా ఇంట్లోంచి వెళ్ళిపోయాను. ఆనాటినుంచి శాతవాహన పిచ్చివాడిలా అయిపోయాడు. నువ్వెళ్ళిన మర్నాటి నుంచి నాల్గునెలలు కనిపించకుండాపోయాడు. ఎక్కడెక్కడో తిరిగి రెండునెలల క్రితం ఈ టౌనొచ్చాడు. అతనిలో పూర్వం వుండే కళ, కాంతిలేవు. ఉత్సాహం అంతకన్నా లేదు. దీర్ఘరోగిలా కనిపించాడు.

వారం రోజుల క్రితం ఆఫీసు దగ్గర కనిపించి కంటనీరు పెట్టుకున్నాడు.

'ప్రియ నన్ను నమ్మలేదు ప్రసూనా!... అదేనమ్మా! నా అశాంతికి, దిగులుకి కారణం ... మరే విషయంలోనైనా తగువు పెట్టుకుని ఆమె వెళ్ళిపోతే నా మనస్సింత క్రుళ్ళిపోయేది కాదు. మనల్ని శంకించి గొడవపడి వెళ్ళిపోయినందుకు గుండె బ్రద్దలై పోతోంది. మనస్సు మార్చుకుని తిరిగి వస్తుందేమోనని ఇంతకాలం ఎదురుచూసాను. కానీ ఆమె ఇక తిరిగిరాదని తేలిపోయింది. ఈ జన్మలో ఆమెను చూడగలనో లేదో... ఆమెలేని బ్రతుకు శూన్యంగా కనిపిస్తోంది. ఈ జీవితం మీద విరక్తి కలుగుతోంది. చచ్చిపోవాలనిపిస్తోంది' అన్నాడు. అతని ముఖంలోని దైన్యాన్ని చూసి నా గుండె నీరైంది.

ఏం చేయగలను? అతన్ని ఎలా ఓదార్చగలను? నిన్నటిరోజున శాతవాహన యాక్సిడెంట్‌లో చాలా గాయపడ్డాడు. చాలా రక్తాన్ని కోల్పోయాడు. యాక్సిడెంట్ యాదృచ్ఛికంగా జరిగిందో లేక ఆత్మహత్యా ప్రయత్నమో తెలియదు. ఎన్నిచోట్ల ప్రయత్నించినా ప్రాణాపాయస్థితిలో ఉన్న శాతవాహనకు సూటయిన రక్తం దొరక్క డాక్టర్ అభిమిత్ర ఆశవదులుకున్నారు. శాతవాహనకు యాక్సిడెంట్ అని తెల్సిన తక్షణం హాస్పిటల్‌కు పరుగెత్తాను.

డాక్టర్ అభిమిత్ర విచారిస్తూ శాతవాహన పరిస్థితి వివరించారు. నా బలవంతం మీద నా రక్తాన్ని పరీక్షించాడు. అది దైవికంగా సరిపోయింది. శాతవాహనకు అపాయం తప్పిం



## స్త్రీ డ్రైవర్లు

సౌదీ అరేబియాలో స్త్రీలు కార్లను డ్రైవ్ చెయ్యగూడదు! అయితే కిందటి సంవత్సరం నవంబర్ ఆరో తేదీన ఉన్నట్లుండి 15 మంది స్త్రీలు రోడ్డు మీద కార్లు డ్రైవ్ చెయ్యటం మొదలుపెట్టారు. వెంటనే పోలీసులు రంగంలోకి దిగి వారిని అరెస్టు చేశారు! 'మళ్ళీ ఇంకోసారి కారు డ్రైవ్ చేయమనే హామీ తీసికొని' వారిని వదిలివేసినా సౌదీ అరేబియా ప్రభుత్వం ఆరునెలల నుంచి రెండు సంవత్సరాల వ్యవధిలో స్త్రీలు కూడా కారు డ్రైవ్ చేసుకోవటానికి ఒప్పుకోవచ్చు అనుకొంటున్నారు! ఏది ఏమయినా అలా ధైర్యంగా రోడ్డు మీద కారు నడిపిన వారి పేర్లు ఆ దేశ చరిత్రలో చిరస్థాయిగా నిల్చిపోతాయి!

—జూపిటర్

ది. డాక్టర్ అభిమిత్ర ఆనందానికి అంతులే కుండా పోయింది. నన్నెంతో కొనియాడు తూ ఆప్యాయంగా మాట్లాడారు. అతని చల్లని మాటలు, అందమైన ప్రవర్తన నా మనస్సుకు నచ్చాయి. స్త్రీ జీవితంలో ఒకేసారి ప్రేమిస్తుందని, ఆ హృదయంలో ప్రేమించిన ఆ ఒక్కరికే స్థానముంటుందని సాటి స్త్రీవైన నీకు చెప్పనవసరంలేదు.

నిన్నటివరకూ పాషాణంగా ఉండిపోయిన నా హృదయం డాక్టర్ అభిమిత్ర నా పట్ల చూపిన ప్రేమాభిమానాలకు కరిగిపోయింది. అతని రూపాన్ని నాకు తెలియకుండానే నా హృదయంలో నింపుకున్నాను. అభిమిత్ర కూడా నన్నే ప్రేమిస్తున్నాడని ఈరోజే తెలిసింది. త్వరలోనే మా పెళ్ళి జరగబోతోంది.

ప్రియా! లోకుల మాటలకు ప్రాధాన్యమిచ్చి శాతవాహనకి నాకు మధ్యగల అనుబంధాన్ని శంకించి వెళ్ళిపోయావు. ఆ లోకులీనాడు నీ విషయం పూర్తిగా మర్చిపోయారు. నీ సంసారం విచ్ఛిన్నమైందని వాళ్ళే మాత్రం విచారించటంలేదు. నువ్వెక్కడున్నావో, ఏ అవస్థలు పడుతున్నావో, శాతవాహన పరిస్థితి ఏమిటో వాళ్ళు తెల్సుకోవడంలేదు. వాళ్ళేంతో నిశ్చింతగా, హాయిగా నిద్రపోతున్నారు. ఏటొచ్చీ చెడిపోయింది మనమే!

స్త్రీ పురుషుల మధ్య ఏర్పడిన అనుబంధాన్ని నీచంగా చూడటం తప్ప పవిత్రంగా చూడలేని లోకుల్ని దూరంగావుంచి, ఈ చివర వాక్యాలను మనస్సుంచి చదివి నన్ను అర్థం చేసుకుని నా కోరిక నెరవేరుస్తావని ఆశిస్తున్నాను.

నన్ను కంటికి రెప్పలా కాపాడుతూ అల్లారుముద్దుగా చూసుకున్న నా అన్న సాయిరోహిణీకుమార్ దురదృష్టం కొద్దీ దూరమయ్యాడు. ఆ భ్రాంతి తీరక నాకు తెల్సిన ఎంతోమందిలో నా అన్నను చూసుకున్నాను. వారందరిలో శాతవాహన నా అన్నని మరిపించాడు. అందుకే ఆపదలోనున్న శాతవాహనకు నా రక్తాన్ని ధారపోసి బ్రతికించుకున్నాను. నా అన్న సాయిరోహిణీ కుమార్‌కు నాకూ రక్తసంబంధం వుంది. దీనిబట్టి శాతవాహనకు, నాకు మధ్యగల సంబంధం, అనుబంధం ఏదైనా ఉంటుందో ఇప్పటికైనా అర్థం చేసుకుని ఈ దీనురాలి ప్రార్థన మన్నించి వెంటనే బయలుదేరి వస్తావని ఆశిస్తున్నాను.

నీవువచ్చేవరకూ నాకు, అభిమిత్రకు పెళ్ళి జరగదు. ఆ శుభకార్యం నువ్వు, శాతవాహన కలిసి జరిపించాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నాను. నీరాకకు ఆతృతగా ఎదురుచూస్తున్న.

నీ జ్ఞానప్రసూన ''

ఉత్తరం పూర్తిగా చదివిన ప్రియాంక కళ్ళు చెమ్మగిల్లాయి. హృదయం ద్రవించింది పశ్చాత్తాపంతో గిలగిలలాడింది.

జ్ఞానప్రసూన వ్రాసిన ఉత్తరాన్ని గుండెల కత్తుకుని ''నిన్ను అర్థం చేసుకున్నాను ప్రసూనా!... నా తప్పు తెల్సుకున్నాను. తప్పకుండా నీ పెళ్ళి మేమిద్దరం దగ్గరుండి జరిపిస్తాం!'' అంటూ కళ్ళు మూసుకుంది. కన్నీళ్ళు జలజలరాలాయి.